కాంగో వ్యవహారాన్ని పరిశీలిస్తే, ఈ అగ్రరాజ్యాలు ఆది నుంచీ ఏ విధంగా ప్రవర్తిస్తున్నది వ్యక్తం అవుతుంది. అయితే ఆ అర్థం లేని వర్తనలోకూడా కొంత అర్థం వుంది. ఈ రాజ్యాలు ఆఫ్రికాలో వలస విధానాన్ని పూర్తిగా వదులుకోలేకుండా వున్నాయి. అందుకు ఆయా దేశాల ఆర్థిక పరిస్థితులు, రాజకీయాలు కారణము కావచ్చు. అందుచేత, ఒక ఆఫ్రికా దేశానికి స్వాతంత్ర్యం రాగానే, అక్కడ తిరిగి ఆ వలస విధానానికి వేరే ముసుగువేసి అది అట్లా చెల్లుబడి అయ్యేట్లు చూడాలనుకుంటున్నాయి. అందుకు సమితిని వినియోగించుకోడానికికూడా ఆ రాజ్యాలు వెనుదీయడంలేదు. ఇప్పుడు కాంగోలో జరుగుతున్న విపర్యయాలన్నింటికి ఇదే కారణం.

అయితే, వీరు ఈ పనిని బెల్జియం లాగా బహిరంగంగా కొనసాగించుకోగల ధైర్యం చాలక ప్రవర్తించడమే అసహ్యమనిపిస్తున్నది. సమితిలో నవ్వుల పాలు కాకుండా, ధర్మపన్నాలకు మోసం రాకుండా ఒక తీర్మానాన్ని ఆమోదించి, తీరా ఆ తీర్మానం అమలులోకి వచ్చే సమయంలో అడ్డంకులను, కష్టాలను కల్పించడం పెద్దరాజ్యాలు స్వాతంత్ర్యాన్ని గురించి కబుర్లు చెప్పే రాజ్యాలు చేయవలసిన పనికాదు. అదీగాక, తమ ఇష్టం వచ్చినట్లు సమితిని నడిపించాలన్న యత్నాన్ని వీరు చేస్తున్నందువల్ల కూడా సమితి అప్రతిష్ఠ పాలైపోతున్నది. ఈ విషయం ఇట్లా అని వారికి తెలియదా? తెలిసే వారు ఇట్లా సమితిని భగ్నం చేస్తున్నారని కాంగో ఉదంతంవల్ల అనుకోవలసివస్తున్నది.

డా॥ ఓబ్రీన్ అంటే తమకు విశ్వాసం లేదని బ్రిటన్ అంటున్నది. ఇక్కడ బ్రిటన్ విశ్వాసంతో పని ఏమి వుంది? సమితికి ఆ ఉద్యోగియందు విశ్వాసం వుంది. ఆ విషయాన్ని సమితి కార్యదర్శి శ్రీ థాంట్ తమ ప్రకటనలో స్పష్టం చేశారు. అటువంటి సందర్భంలో బ్రిటన్, ఫ్రాన్సులు ఈ రకంగా వ్యవహరించడంలో అక్కడ పని చేస్తున్న సమితి ఉద్యోగులను రచ్చకీడ్వడంలో, వారిపై ఒత్తిడులు తెచ్చిపెట్టడంలో అర్థం ఏమిటి? తమకు ఇష్టం కానివిధంగా సమితి నడిస్తే, దానిని పరోక్షంగా భగ్నం చేస్తామని చెప్పడమే కదా! ఇట్టి వీరి ప్రవర్తన రష్యా ప్రవర్తనకన్న మెరుగుగా వున్నదన డానికి వీలు వున్నదా?

ఇప్పుడు డా॥ ఓబ్రీన్ స్థానే ఇంకో వ్యక్తి ఆ పదవిలోకి వచ్చాడు. ఆయన అంటే కొన్ని దేశాలకు విశ్వాసంలేకపోవచ్చు. అప్పుడు ఆయనకూడా ఇట్లా వైతొలగవలసిందేనా! ఇట్లా అయితే, ఈ కాంగో వ్యవహారమూ, కటాంగా వ్యవహారమూ ఎప్పటికి పరిష్కారం అవుతాయి?

కటాంగా సమస్య శాంతియుతంగా పరిష్కారంఅయ్యేట్లు చూడడానికే తామీ పనులన్నీ చేస్తున్నట్లు బ్రిటన్, ఫ్రాన్సులు ప్రచారం చెబుతున్నాయి. మరి అది శాంతియుతంగాగాని, మరో విధంగాగాని పరిష్కారం కావాలంటే, అక్కడినుంచి విదేశీ కిరాయిసైనికులంతా వైతొలగిపోవలసివున్నదని, వారిని అక్కడినుంచి గెంటివేయవలసివున్నదని సమితి తీర్మానించింది. ఇప్పుడు వారిని అక్కడనుంచి తొలగించడానికే బ్రిటన్, మొదలైన దేశాలుఅడ్డుపడుతూ వుంటే, ఏమనుకోవాలి? ఆ సమస్య పరిష్కారం కావడం ఈ రాజ్యాలకు ఇష్టం లేదనుకోవాలా? ఇప్పుడు సమితి ఈ రాజ్యాల ఈ పరోక్ష ప్రతిఘటనను గురించి ఏమి చేస్తుంది? ఈ సమస్యతో ఆది నుంచి సంబంధం పెట్టుకొని, సైన్యాన్ని పంపి ఖర్చులనుభరిస్తున్న భారతదేశం ఏమిచేస్తుంది? కాంగో తీర్మానాన్ని ఆమోదించిన రాజ్యాలన్నీ ఏమి చేస్తాయి? ఇదే ఇప్పుడు తేలవలసినసమస్య.

న్యాయ పంచాయతీ అధికారాలు

శాసన సభకు పరిశీలన సంఘం నివేదిక

హైదరాబాద్, డిసెంబరు 2:— గ్రామ పంచాయతీల బిల్లు శాసనము అయిన తిరువాతి ఏర్పాటే న్యాయ పంచాయతీలకు కేసులను గురించి విచారించే అధికారము వుండాలని గ్రామ పంచాయతీల బిల్లును పరిశీలించిన సమిష్టి పరిశీలక సంఘము సిఫార్సు చేశారు.

సమిష్టి పరిశీలక సంఘం నివేదికను నేడు ప్రణాళికలమంత్రి తిరుపతి విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు శాసన సభకు సమర్పించారు.

పంచాయతీ మార్గంలో జరిగే కొన్ని నిర్దుష్టమైన నేరాలను విచారించే అధికారము న్యాయ పంచాయతీలకు వుండాలనీ, పంచాయతీ అధికారి ప్రాంతములో వుండే, ప్రతి పోలీసు ఉద్యోగి విధి నిర్వహణలో నిధిగా న్యాయ పంచాయతీకి తోడ్పడేటట్టు చేయాలనీ కూడా సిఫార్సు చేశారు.

న్యాయ పంచాయతీ నిర్దుష్ట నేరి నప్పుడు ఆరు నెలలలోగా పునర్నిర్మాణం జరగాలని, ప్రత్యేక అవసరము వుంటే ఒక సంవత్సరమువరకు రద్దు చేయవచ్చని సమిష్టి పరిశీలన సంఘం వారు సూచించారు.

ప్రతి పంచాయతీ ప్రభుత్వము గ్రామంలో పనులుచేసే పన్నుమీద సర్ ఛార్జీ రూపములో సుంకము విధించవచ్చని సంఘము నిశ్చయించింది.

మంద బైళ్లు, స్మశానాలలాంటి కొన్నిరకాల పోరంబోకులపై అధికారము కొన్ని మరకులకు లోబడి పంచాయతీలకు వుండాలని సిఫార్సు చేశారు.

పంచాయతీ బడ్జెటును పెద్దాళ్లలోగా సమితి ఆమోదించాలనీ, పర్యంచు, ఉపసర్పంచులపై విశ్వాసరాహిత్య తీర్మానాలను చర్చించవలసిన సమావేశాలను నోటీసు అందిన 20 రోజుల్లోగా సమావేశపరచాలని ఆ సమావేశానికి 'కోరం' మొత్తము సభ్యులలో అయిదింట మూడు వంతులుగా వుండాలని కూడా సమిష్టి పరిశీలన సంఘం వారి సిఫార్సులలో వున్నాయి.

కాశ్మీర్ సమస్యః

సమితిపై పెద్ద ఆశలు లేవట

అయూబ్ చర్యకు ఖుర్షీద్ అసంతృప్తి

కరాచీ, డిసెంబరు 8: కాశ్మీర్ సమస్యను భద్రతా మండలికి తిరిగి నివేదించడంవల్ల ఏదో వొగుగుతుందని తమ ప్రజలు పేరాశలు పెట్టుకొనిలేరని పాకిస్తాన్ ఆక్రమణలోవున్న కాశ్మీర్ "అధ్యక్షుడు" శ్రీ కె. హెచ్. ఖుర్షీద్ పేర్కొన్నారు.

సమితికి కాశ్మీర్ వివాదాన్ని తిరిగి నివేదించేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన నిర్ణయం గురించి శ్రీ ఖుర్షీద్ వ్యాఖ్యానిస్తూ మండలిలో చర్చలవల్ల ప్రజలకు మళ్ళీ కాశ్మీర్ సమస్యగురించి జ్ఞాపకపరచడమైనా అవుతుందే మో నన్నారు.

కాశ్మీర్‌లో జనవాక్య నిర్ధారణకు భద్రతామండలి సమర్థమైన చర్యలు తీసుకొనలేక పోయినప్పటికీ గొప్ప రాజకీయంగా ఒత్తిడి తెచ్చడం, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని కూడగట్టకొనడం అవసరమై వున్నదని ఆయన వక్కాణించారు.

పాకిస్తాన్‌ను అన్ని రంగాలలోను తన ప్రభుత్వం బలపరచగలదని, అయితే కాశ్మీర్ సమస్య ప్రధానంగా తమ సమస్య అయి వున్నందువల్ల దాని విముక్తికి తామే తెగించి వుండాలని ఆయన అన్నారు.

రాజభవనం వార్తలు

హైదరాబాద్, డిసెంబరు 8:— మునిసిపల్ పరిపాలన డైరెక్టరు శ్రీ జి. నారాయణరెడ్డి, డిప్యూటీ డైరెక్టరు (ప్రజారోగ్య డైరెక్టరు డాక్టర్ గులాం అహమ్మద్, స్టేట్ బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజరు శ్రీ ఎస్. బి. పూరి ఉదయం రాజభవనములో గవర్నరును కలుసుకున్నారు.

శ్రీమతి లలితాపాటర్ పరోక్షిజీవిత హోలును సందర్శించారు.

మద్రాసు ఆంధ్ర విద్యార్థి విజ్ఞానసమితి

వార్షికోత్సవాలు ప్రారంభం

మద్రాసు, డిసెంబరు 2: స్థానిక ఆంధ్ర విద్యార్థి విజ్ఞానసమితి వార్షిక ప్రారంభోత్సవం నిన్న సాయంకాలం సెయింట్ మేరీ హాలులో ప్రఖ్యాత దర్శకులు శ్రీ సి. ఎస్. రావు చేశారు. సభకు విద్యార్థి అధ్యక్షుడు శ్రీ సాయిబాబా అధ్యక్షత వహించారు.

శ్రీ సి. ఎస్. రావు మాట్లాడుతూ "భారతదేశ భాషాది విజ్ఞానాలలో కూడా యీనాడు నిలిచివున్నదీ అంటే మనం అనుసరించే శాంతియుత విధానాలే కారణమని, బాపూజీ అడుగుజాడల్లో నడిచే యీ దేశంలో విద్యార్థులపై గల బాధ్యతను వారు గుర్తెరిగి; దేశ పౌన్నత్యాన్ని నిలపాలని" విద్యార్థులను కోరారు. పిసి సటులు శ్రీ రమణయ్యారి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను ప్రస్తావించి, చదివేది ఒకటైతే చేసేది మరొకటి అవుతున్న యీ ప్రపంచంలో భవిష్యత్ జీవితానికి పనికొచ్చే పనులు వున్నా విద్యార్థులు ఎన్నో వాలనీ, విద్యార్థిదశలోనే ముందు జీవితి బాధ్యతలను గ్రహించి గుర్తెరిగి మెలగితే; వారి భవిష్యత్ జీవితం తిక్కన బడిదుడుకులకు లోనవుతుందనీ ఏమేమనాటి విద్యావిధానంలోగల లోపాలను దృష్టిలో వుంచుకుని విద్యార్థులు దానిని సద్వినియోగపరచుకుని, జీవితాన్ని చక్కదిద్దుకోవాలని" హితవు చెప్పారు.

సినీనటి శ్రీమతి రాజసులోచన మాట్లాడుతూ "వెనుకటికి రాజులు కళాకారులను సన్మానించేవారని, ఏతే యిప్పుడు కాలం మారి, విద్యార్థులు, ప్రజలు వారిని సన్మానించడం ముదావహమనీ, వాస్తవానికి రాజకీయపత్రి వాణిజ్యపత్రికలు ఉపన్యాసాలిచ్చినట్లు కళాకారులు ఉపన్యాసాలివ్వలేక పోయినా తాను విద్యార్థులు లభించినగౌరవాలకు ముగ్ధురాలనయ్యానని" హర్షం వెలిబుచ్చారు.

తర్వాత సినీ గాయకులు శ్రీ మాదవపెద్ది సత్యం శ్రీమతి రాణిగారలు ఆర్కెస్ట్రాతో సహా విద్యార్థిలోకం మెచ్చిన, వారికి నచ్చిన పాటలు పాడి వినిపించారు.

తాంబరంలో తెలుగు ప్రాథమిక పాఠశాల

తాంబరం, డిసెంబరు 8: నేటి వుదయం తాంబరంలోని ముడిమార్ రోడ్డు వద్ద తెలుగు ప్రాథమిక పాఠశాలకు ప్రారంభోత్సవం జరుపబడింది. ఈ పాఠశాలను తెలుగు విద్యా, సాంస్కృతిక సంఘం, తాంబరం, ఏర్పాటుచేసింది.

సభకు శ్రీ కోనె కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. తాంబరంలో తెలుగు పిల్లలకు ప్రాథమిక పాఠశాలలేక పడుతున్న ఇబ్బందులను సంఘాధ్యక్షుడు, శ్రీ వి. సి. కామాక్షీరావు వివరించారు. ప్రజలు తమ పూర్తి సహకారాన్నిచ్చి ఈ పాఠశాలను వృద్ధిలోకి తేవాలని వారు కోరారు.

సభాధ్యక్షుడు, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, శ్రీయుతులు టి. ఎం. నారాయణపిళ్లై, నివాయకం తదితరులు పాఠశాలకు తమ శుభాకాంక్షలు అందజేస్తూ వుపన్యసించారు.

విజయవాడ డివిజన్

ప్రభుత్వపు బస్సులలో ప్రయాణికుల దురవస్థ

—విచారణ జరపవలసిన ఆగత్యం

[ఆంధ్రపత్రిక విజయవాడ ప్రతినిధి]

విజయవాడ డివిజన్‌లోని బస్సు ప్రయాణికులు నానా అవస్థలూ పడవలసివస్తోంది. బస్సులు నిర్దిష్ట వేళలకు నడపడంలేదు; బస్సులులేక కొన్ని సందర్భాలలో సర్వీసులను రద్దుచేస్తున్నారు. దివానికి సగటున 40 బస్సులు 80 నిమిషాలనుంచి 105 నిమిషాలవరకు అలస్యంగా బయలు దేరుతున్నాయి.

బస్సు రూట్లను జాతీయం చేయడంలోని ఉద్దేశం కేవలం ఆదాయం పొందడమేకాక ప్రజలకు మంచి ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయడం కూడా ఉంది. వీటిలో మొదటిది నెరవేరుతోందే తప్ప రెండవదాని విషయం గోడు రచ్చాడాంస్థ కాని, ప్రభుత్వం కాని పట్టించుకున్నట్లు కనుపించడంలేదు. ఏవో కొన్నిమార్లు సమీక్షం చేసి వాటిని ఆర్. టి. సి. కి అప్పగించినంతలో ప్రభుత్వ బ్యాయతి తీరిపోగు. ఆ సంస్థ సక్రమంగా పనిచేస్తూ ప్రభుత్వలక్ష్యాన్ని, ఆశయాన్ని ఆచరణలో పెరుగుతోందో లేదో ప్రభుత్వం గమనిస్తూవుండాలి. "ఆర్. టి. సి. సర్వ స్వతంత్రసంస్థ; దానిపై ప్రభుత్వానికి అజమాయిషీలేదు" అని ప్రభుత్వం తప్పించుకొనే వీలులేదు. ప్రజలనుండి పన్నులరూపంలో వసూలుచేసిన లక్షలాది రూపాయలను ఒక సంస్థపరం చేయడంలోని భాగ్యతను అతిక్రమించి పదులకొద్దీ వీలులేదు. పైగా ప్రభుత్వం ఒక లక్ష్యంతో యీపనిచేస్తూ ఆ లక్ష్యం నెరవేరుతోందో లేదో తప్పక పరిశీలించవలసిఉంది. ఎప్పుడూ ఏబస్సుతో ప్రయాణీకుల కొరతలేదు. ప్రతిబస్సులోనూ పూర్తిగా ఉంటున్నాగు. ఇందువల్ల ఆదాయం బాగానే వుండాలి. కాని ప్రయాణీకులకు సౌకర్యాలు మాత్రం లేవు. ఈ విషయంలో విజయవాడ డివిజన్‌లోని పరిస్థితి ఇది.

విజయవాడ డివిజన్‌లో 120 బస్సులు ఉన్నాయి. ఇక్కడినుండి వివిధ మార్గాలలోను రోజుకు 108 సర్వీసులు నడుస్తున్నాయి. అంటే అదనంగా 12 బస్సులున్నాయన్నమాట. ప్రస్తుతం 15 బస్సులు భారీ మరమ్మతులలో ఉన్నాయి, రెండు బస్సులు ప్రమాదానికి లోనై వినియోగం కాకుండా ఉన్నాయి. దీనివలన రోజుకు 8 బస్సులు కొరత ఏర్పడుతోంది. ఈ కొరతమాట అటుంచి, తక్కిన బస్సులయినా నిర్ణీతవేళకు కదలవు; కదలడంమాట దేవుడెరుగు కాని స్టాండునుండి బయలుదేరవలసిన వేళకు డిపోనుంచి బస్సేరాదు. డిపోనుంచి బస్సు ఎప్పుడు వస్తుందో స్టాండ్‌లోని ఇన్‌స్పెక్టరుకు కాని, కంట్రోలర్లకు గాని తెలియదు. కొన్ని సమయాలలో ఆ సలు అసలు బస్సు కదలరాదు. తర్వాత బయలుదేరే బస్సు వస్తుంది. బస్సులను కేటాయించే డిపోకు, బస్సులు బయలుదేరే స్టాండుకు సమన్వయం మేమీ లేదు. బస్సు సిద్ధంగా ఉన్నదీ లేనిదీ తెలిసికొనే ప్రయత్నాలు స్టాండులో జరగవు. బస్సు ఎప్పుడొస్తుందో అని ప్రయాణీకులు కాచుకొని కూర్చోవడం జరుగుతోంది.

పోనీ, ఏదోబస్సు ఎప్పుడోఒకప్పుడు వచ్చినా దానిలో చోటు దొరకడం అదృష్టంపై ఆధారపడిఉంది. బుకింగ్ ఆఫీసు లున్నాయే కాని అందుగా టిక్కెట్లు ఇచ్చే ఏర్పాటులేదు. ప్రయాణికులు బస్సులోనికి ఎక్కాక కండక్టరు టిక్కెట్లు ఇస్తాడు; అసలే బస్సు ఆలస్యంగా వస్తుంది; దానికితోడు టిక్కెట్లు పూర్తిగా ఇవ్వవలంటయ్యాక కాని అది బయలుదేరదు. పైగా ముఖ్యమైన చిక్కు ఏమంటే - ముందుగా టిక్కెట్లు ఇవ్వనందున ప్రయాణీకులు తోసుకుని ఎక్కడం జరుగుతోంది. ఆ "తోపిడీ"కి తట్టుకొన గలిగేవారికి తక్కిన ఇతరులకు స్థానంలేదు. స్త్రీలు, పిల్లలు; ముసలివారు దీని మూలంగా అనేక బాధలు పడవలసి వస్తోంది. తొందరపనులమీద, కోర్టులకు వెళ్ళేవారికి విపరీతమైన ఆటంకం కలగుతోంది. స్టాండ్‌లో బుకింగ్ ఆఫీసులు చాలను ఉన్నాయి వీటిలో ప్రతిరోజు తెరచేది ఒక్క గుంటూరుది. అదయినా ఉదయం 8 గంటలయితేకాని తెరవరు. అంతేవరకు ప్రయాణీకులు "తోపిడీ"లో బస్సు ఎక్కవలసిందే. బుకింగ్ ఆఫీసు తెరవగానే అక్కడి బోర్డు అయినాకట్టగు; చెప్పనయినా చెప్పరు. టిక్కెట్లు యిస్తాడుకదా అని ప్రయాణీకులు క్యూలోనిలబడడం, తీరా బస్సు వచ్చేసరికి అలస్యంగా వచ్చినవాగు అబండి ఎక్కడం, ముందుగా వచ్చినవాగు అలా కొనుగోలు ఉండడం పరిపాటయింది. తక్కినవి ఆ సలు తెరవనే తెరవరు. ఉపయోగించని దానికి వాటిని కట్టడం ఎందుకో తెలియదు. ప్రజల కర్థనీళ్ళు తుడవడానికీ, మంత్రులు, ఇతర ఉద్యోగులు తమ పరిశీలనను నిర్వహించనూ లేదు. కాని ప్రయాణీకులు పడుతున్న బాధలు చూసేది జాతీయం చేయడంవల్ల ఎంగుకూ వినియోగంకావు. ప్రయాణీకుల పొరబాట్లార్థంచేసిన ఈ ఏర్పాటును ఎంగుకూ ఉపయోగించకుండా చేసున్నారో అర్థం కాదు. వీటిని ఉపయోగించనంతవరకు వీటి నిర్వాణారికి వెచ్చించిన సొమ్ము దుర్వ్యయం అయినట్లే లెక్కకదా!

ఏ సమయంలో సాండుకు వెళ్లినా బస్సులేదనే మాటలు ప్రతిధ్వనిస్తాయి. సాధారణంగా 105 నిమిషాల అలస్యం జరుగుతోందని అధికారులలెక్క. కొన్ని సందర్భాలలో రెండు లేక మూడు గంటలపాటు బస్సులు లేని పరిస్థితులున్నాయి. ఈ అలస్యంవల్ల దూర ప్రదేశాలకువెళ్ళి తిరిగి రావడం కుదరదన్న కారణంగా కొన్ని సర్వీసులను రద్దు చేసున్నారు. దీనివల్ల ఆ ఊరి ప్రయాణీకులు రాత్రి విజయవాడలో ఆగిపోవలసివస్తోంది. ఎన్నో బాధలు పడవలసి వస్తోంది. రైళ్లు అలస్యం ప్రయాణీకులకు తెలిసే అవకాశం ఉందికాని, బస్సుల విషయంలో మాత్రం ఎంతమాత్రంలేదు. అలస్యమైన బస్సు ఎప్పుడు వచ్చేదీందో స్టాండ్‌లోని ఇన్‌స్పెక్టరికే తెలియదు. ఇక ప్రయాణీకులకెలా తెలుస్తుంది? ఇంగుకు తప్ప ఎవరిదయినా ప్రయాణీకులు ప్రభుత్వాన్ని దుర్వ్యయపరుతున్నారు. బస్సులను వేళకు నడపలేని ప్రభుత్వం జాతీయం చేయడమెందుకనీ, వేలాది రూపాయల ఖర్చుతో యింతమంది ఉద్యోగులు ఎందుకనీ వారంటున్నారు. స్టాండుకు వెళ్ళి ఈ మాటలు వింటుంటే ఎంతో ఆవేదనకరంగా ఉంటాయో తెలుస్తుంది. అయితే ప్రయివేట్, ప్రభుత్వ సర్వీసులమధ్య భేదం లేకపోలేదు. ప్రయివేటు బస్సులు యిన్ని బస్సులు నడపనూలేదు, ఇంత భాగ్యతను వహించనూ లేదు. కాని ప్రయాణీకులు చూసేది జాతీయం చేయడంవల్ల కలిగే ఫలితాలను మాత్రమే. మొదట్లో కొన్ని లోపాలున్నా వాటిని సవరించి సహించమనడమూ సమంజసం కాదు.

ఈ అలస్యానికి కారణం ఏమిటని విచారిస్తే బస్సులకు అవసరమయిన విడిభాగాలు లేకని తెలిసింది. దీనికితోడు తగినంతమంది మెకానిక్స్ కూడా లేరట. ఇక్కడి డిపోలో సోర్సు వుంది కాని సామగ్రి తక్కువగా ఉంది. సాధారణంగా సామగ్రి కొనడంలో యీక్కడి అధికారులు కొన్ని డిపార్ట్‌మెంటులో చిక్కులను ఎదుర్కొంటున్నట్లు ఉంది. అవసరమైన విడిభాగాలు హైదరాబాదులోని సెంట్రల్ స్టోర్సులో ఉన్నాయో లేదో తెలిసికోవాలి. అక్కడుంటే వచ్చేంతవరకూ బస్సు మూలన పడవలసిందే. అక్కడ లేకపోతే తిమ అధికారులకి లోబడి వ్యవహరించాలి. ఏదోవిధంగా విడిభాగాలు సంపాదిస్తే మెకానిక్స్ ఉండరు. ఆర్. టి. సి. వారిచ్చే జీతాలు తక్కువ కావడంవల్ల మెకానిక్స్ యితరచోట్లకు పోతున్నారు. ఇదే విధానాన్ని డ్రైవర్లు కూడా అవలంబిస్తున్నారు. ఈ సమస్యను ఎదుర్కొనడానికి ఆర్. టి. సి. వెంటనే చర్యలు తీసికోవలసి ఉంది.

ఈ డివిజన్‌లోని బస్సుల పరిస్థితి కూడా బాగుగాలేదు. రోడ్లు బాగుండనందున బస్సులు త్వరితంగా పాడైపోతున్నాయని అధికారులే అంగీకరిస్తున్నారు. మేదూగ్, ఆకిరిపల్లి రోడ్లు ఇందుకు తార్కాణం. రష్యాలోని రోడ్లను మంచి పరిస్థితిలో ఉంచేందుకు ప్రభుత్వం పూనుకోవాలి. జిల్లాలోని పరిస్థితినిబట్టి ఆర్. టి. సి. వారు అదనపు (స్పేర్) బస్సులసంఖ్యను అధికం చేయాలి. నిబంధనలప్రకారం 12½% మేరకు యీ బస్సులను ఏర్పాటు చేసేవామని ఊరుకో వీలులేదు. మరమ్మతులూ లేక, అదనపు బస్సులూ లేక సర్వీసులను నిర్వహించడమెట్లా? తన అధీనంలోని డివిజన్‌లో పని ఎలా జరుగుతున్నదీ ఆర్. టి. సి. విచారణ చేయించి తగు చర్యలను తీసికోవలసి ఉంది. లేకపోతే ఆర్. టి. సి. వ్యవహరిస్తున్న తీరుపై ప్రభుత్వమే విచారణ జరిపించవలసి ఉంటుంది.

జాతీయం చేయడంలోని లక్ష్యం సంక్షేమ రాజ్యస్థాపన కావడంవల్ల ప్రభుత్వం తన లక్ష్యం ఎంతవరకూ సాధించబడుతోందో తెలిసికోవలసిన అవసరం ఉంది. జాతీయం అన్నది ప్రజలకు హానికరమైతే దీనికొక విమర్శారం పెట్టవలసిందే. నిర్వహణలోని లోపాలను తొలగించేందుకు ప్రారంభం నుంచీ శ్రద్ధ వహించాలి. లేకపోతే జాతీయంచేసే కార్యక్రమం అపహాస్యం పాలై, విఫలంకాక తప్పదు.

లేఖలు

దేవాలయ నిధుల వినియోగము

ఆర్యా, తిరుమల తిరుపతి దేవస్థానమువారు క్రొత్తగా బొంబాయిలో ఒక కళాశాల నెలకొల్ప యత్నించుచున్నారనుట భక్తులకు, ఆస్తిక హిందువులకు బాధాకరముగ నున్నది. క్రైస్తవ మిషనులతో తుల్యమగు ఆస్తిక సంపత్తిగల దేవస్థానమువారు హిందూమత ధార్మిక ప్రచారమునకెట్టి ప్రణాళికల రచనల ఉత్సాహముగ నేపట్టకుండుట ప్రజలకు నిరాశకలిగించుచున్నది. దేవాలయ నిధులు ఆస్తిక హిందువుల వలననే కూర్చబడుచున్నవనుట నిర్వివాద విషయము. క్రైస్తవులు, విశ్వవిద్యాలయ పట్టప్రదాన సమయమందును, ఉచితముగ బైబిలు తత్సంబంధ అధ్యాత్మిక, నైతిక ప్రబోధల కనుగుణ్యమైన కరపత్రముల పంచుచు తమ ధర్మవాప్తి గావించుచున్నారు.

పైవిధముగ క్రైస్తవుల నుదహరణముగ గొని దేవాలయ నిధుల గీతి, రామాయణము, మహాభారత మొదలైన హిందూధర్మ ప్రచార సాహిత్యము ద్వారా ధర్మప్రచారము గావించుటుచితము వాంఛనీయము నైయున్నది. ఇటి కృషిచే దిన దినము క్షీణించుచున్న నైతిక విలువలుగల భారతీయ యువకులు తమ ధర్మనైతిక విలువల నిర్మించుకొని భారతజాతికి గర్వకారణము కాగలరు గా! మన భగవద్గీతాదుల ప్రచారముద్వారా హిందూ సమాజము స్వీయ ధర్మమునెరిగి జాగృతము కాగలదు. కాన ధర్మాసక్తులైన హిందువులు, హిందూ సంస్థలు విషయమును తిరుమల దేవస్థానపు అధికారులకు ప్రభుత్వ మతాదాయ సంస్థల దృష్టికితెచ్చి విదేశీ కాష్ట్రియ కళాశాలకు ఇత్యాదులకై వెచ్చింపబడుతున్న ధనము నీ సత్కార్య నిర్వహణకై వెచ్చింప ప్రార్థించ కోరుచున్నాము.

తూములూరి శేషగిరిరావు,
(ఒంగోలు.)

శ్రీశైలం సత్రాలు

ఆర్యా, భూకైలాసమైన, శ్రీశైల మహాక్షేత్రమునకు ప్రభుత్వము వారు ఎన్నో లక్షలు వ్యయము చేసి, ఎంతో ప్రయాసకునోర్చి కొలదిమోపకుండ కొన్ని గంటలలో పయనించునట్లు చక్కని కాలమార్గము నేర్పాటుచేసినారు. క్షేత్రములో శ్రీశైల దేవస్థానమువారు యాత్రికులకు నివసించుటకు చక్కని సత్రములు గదులకు అనుకూలమగు వసతులు చక్కగా యేర్పాటుచేసినారు. ఫలహారశాలలు, భోజనశాలలు యాత్రికుల కనుకూలమగురీతి నేర్పాటు చేసిరి. కాని సత్రములో వంటచేసుకొను యాత్రికులకు పచ్చిబియ్యమైనా రానూరుకొనుటకు కనీస మొకరోలైనను లేనందున, యాత్రికులు చాలా బాధపడవలసి వచ్చుచున్నది. అంతేకాక సత్రములకు వాల్గు పైపుల వాల్గుగోట్లు, గుబ్బుకొనుటకు, నూరుకొనుటకు తగు సాధనముల నేర్పాటుచేసి యాత్రికులకు తగువసతి నేర్పాటు చేయగలరులకు దేవసాధారికారులకు మనవి పూర్వకముగా తెలుపుకోవడమైనది. అంతే గొప్ప కార్యక్రమములో యిటువంటి స్వల్ప కార్యముల నొకలెక్కగా పరిగణింపక తీర్చకార్యములు చేయించి యాత్రికుల యిబ్బందులకు సహకరింపగలరని విశ్వసింపుచున్నాము.

అద్దంకి. గుంటూరు వెంకటస్వామి.

* * *

శ్రీశైలంలో పూజాదికములు

భక్తుల యిబ్బందులు

ఆర్యా, శ్రీశైల మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక అమ్మవార్ల దర్శనార్థమై, పూజలు సలుపుటకై, భక్తులనేకులు సంవత్సరము పొడవునను శ్రీశైల క్షేత్రమునకు విచ్చేయుచున్నారు. భక్తులు దేవతాదర్శనమునకు గు॥ని. నైవేద్యమునకు గు॥ని, అభిషేకమునకు గు॥ లను చెల్లించవలయునని కట్టడి చేసియున్నారు. దూర ప్రాంతములనుండి వ్యయ ప్రయాసల కోర్చివచ్చిన భక్తులు, పైకట్టడులు చెల్లించుకొన్న తరువాత, ఖర్చుకు ములు సక్రమముగా జరపగలిగో, వారికి అధికమైన మనోవేదన కలుగును.

అచ్చటి పూజాగణాలు నామకరణ పూజ చేసినట్లు చేయుచు, కార్యక్రమమును ముగించుటనుబట్టి వారికి భక్తియందు ఆదరములేనట్లు కనబడుచున్నది. కష్టపడ్డ ముగోర్చి వచ్చుచున్న భక్త

స్నేహ దృక్పథంతో సమస్యల పరిష్కారం

ప్రపంచ క్రైస్తవాలయాల మండలి మహాసభలో ప్రధానమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 4:

"నేటి ప్రపంచంలోని చిక్కు సమస్యలను పరిష్కరించేటందుకు స్నేహదృక్పథం అలవర్చుకోవాలి. నా స్తవానికి నే డవలంబించే విధానాలను చూస్తూవుంటే ఇవి సమస్యలను పరిష్కరించడానికి బదులు కొత్తవాటిని సృష్టిస్తున్నాయి" అని శ్రీ నెహ్రూ అరవై దేశాల క్రైస్తవాలయాల మండలి సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

తాను ప్రజలతోను సమస్యలతోను వ్యవహరించినప్పుడు ఎన్నడూ శాంతియుత స్నేహ దృక్పథాలకు అవకాశం వుంటుం దనుకుంటున్నాననీ, అలాంటి దానివల్ల ఎవరూ ఎవర సిద్ధాంతాలను విడనాడుకో నక్కర్లేదని చెప్పారాయన.

శ్రీ నెహ్రూ యీ సమావేశంలో పాల్గొనేటందుకు నేడు యిక్కడికి విజ్ఞానసభకు వచ్చినప్పుడు, అయినకు ప్రపంచ క్రైస్తవాలయాల సమితి కేంద్రకమిటీ అధ్యక్షులైన డా॥ ఫ్రాంక్లిన్ ఫ్రై, దానియెల్కు ఐదుగురు అధ్యక్షులూ, స్వాగతం చెప్పారు. 1200 మంది క్రైస్తవాలయ ప్రతినిధులు, లేచి నిలబడి శ్రీ నెహ్రూకు స్వాగతం చెప్పి మిన్నుముట్టేలా హర్షధ్వానాలు చేశారు.

ఈ మండలి మహాసభ తరపున; శ్రీ నెహ్రూను ఆహ్వానిస్తూ శ్రీ ఫ్రాంక్లిన్ ఫ్రై "నెహ్రూను" ఈ "కాలంలోని మహామేధావులలో ఒకరిగా, గొప్పరాజనీతిజ్ఞునిగా, మహత్తర వ్యక్తిగా" పేర్కొన్నారు. ఆయనకు విశ్వాఖ్యాతి వుందని చెప్పారు. వెనక 1962 లో లక్నోకివచ్చి, శ్రీ నెహ్రూ యీ మండలి కేంద్రకమిటీకి హాజరైన, ప్రసంగించిన సంగతి జ్ఞాపకంతెచ్చి "మేము నెహ్రూ నేతృత్వాన్ని మాకొక అసాధారణమైన గౌరవంగా భావిస్తున్నాము. నిజానికి వర్తమాన ప్రపంచ సైతికతలు ఆయనద్వారా తిప్ప మరోలాగ మేం అవగాహన చేసుకోలేము" అన్నారు శ్రీ ఫ్రాంక్లిన్.

భారత ప్రభుత్వం యీ మండలి తీర్మాన సభకై చేసిన ఏర్పాట్లకు ఆయన మండలితరపున కృతజ్ఞత తెలిపారు.

ప్రతినిధి సభ్యులను ఆహ్వానిస్తూ శ్రీ నెహ్రూ "భారతీయులకు; ముఖ్యంగా ఢిల్లీ ప్రజలకు యిక్కడికి అసాధారణమైన; పాటిలేనంత గొప్ప సంఘటన. ఎందుకంటే యీ తీర్మాన సభ తినతో పాటు ప్రపంచంలోని అనేక మతాధిపతులను తీసుకొచ్చింది" అన్నారు.

ఈ అసెంబ్లీ అనేక ప్రాథమిక సమస్యలను చర్చించనున్నందుకు ఆయన తనహర్షం వెలిబుచ్చారు.

"ఈ తీర్మాన సభ యీ సమస్యల మీద ఏం చెపుతుందో అది ప్రపంచంలో అనేకులమీద తిప్పక ప్రభావం చూపెడుతుందని" తాను నమ్ముతున్నానన్నారు శ్రీ నెహ్రూ.

ఆయన యింకా యిలా అన్నారు. "ప్రజాస్వామ్యంలో రాజకీయ వేత్తలు విజ్ఞులు మున్నగువారి పాత్ర క్లిష్టతరమైనదే, ఎందుకంటే వారు తమను ఎన్నుకొన్నవారి అభిప్రాయాలను ప్రతిబింబించాలి. అంతేగాక అప్పుడప్పుడవసరం అయితే; కొన్ని సమస్యలలో తమ అభిప్రాయాలనుకూడా ప్రజలకు నచ్చజెప్పగలగాలి. తమ ఆంతర్యం సరిగ్గా చెప్పకోలేకపోతే వారు ప్రజలకు దూరమై వేరైపోతారు."

"మతసంబంధమైన నాయకులు నిరంతరంగా సత్యాన్వేషణ చేస్తూ వస్తూవున్నారు. చాలామంది తనకు లభించిన సత్యాన్ని దానివల్ల రాగల పరిణామాలను లెక్కచేయక ప్రచారంకూడా చేస్తూనే వున్నారు.

"సాధారణంగా అందుకు వారు బలి దానం అవుతున్నారు కూడా. కాని రాజకీయాలలో వున్నవారిసంగతి వేరు. వారు అనేకచోట్ల రాజీ పడుతూ వుండాలి. రాజీకూడా కొంత మేరకు మంచిదే. కాని అదీ అధికమైతే కాలు జారినట్లే అవుతుంది. ఇదీ సమస్య ఇదీ చిక్కు. సాధారణంగా రాజకీయజ్ఞులు ఎదుర్కొనేది. ఐతే మతాధిపతులకు మాత్రం యీ చిక్కు రాదనా? రాకపోదు. వారుకూడా ప్రజలకు వారి మనస్సులకు అర్థమయ్యేలా విషయాలను చెప్పగలగాలి."

కరీంనగర్ జిల్లా ప్రాజెక్టులు

శాసనసభలో మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 2: కరీంనగర్ జిల్లాలోని మూలవాగు ప్రాజెక్టు సర్వే పూర్తి అయినట్లు నేడు శాసనసభలో మంత్రి సి. హెచ్. రాజేశ్వరరావుకు తెలియజేశారు. తృతీయ ప్రణాళికలో చేర్చిన ఈ ప్రాజెక్టు అంచనాలు ఇంకా నిర్ణయము కాలేదని అంచనాలు మంజూరైన తరువాత పని ప్రారంభమవుతుందని చెప్పారు.

పిరిపిళ్ళకాటాలాకా అడవిపాడు గ్రామంలోని ధర్మవరం చెరువుకు సంబంధించిన అంచనాలు మంజూరుకాలేదని, భర్చుతిక్కువతో పని జరిగే పథకము గూర్చి ప్రధాన ఇంజినీరు పరిశీలిస్తున్నారని మంత్రి తెలియజేశారు.

అంతారం ప్రాజెక్టును తృతీయ ప్రణాళికలో చేర్చనట్లు, ఆ పథకము ఇప్పుడు ప్రభుత్వముపరి పరిశీలనలో వున్నట్టుకూడా మంత్రి చెప్పారు.

కొండపల్లివద్ద రైలుప్రమాదం

గాయపడినవారి పేర్లు

బొంబాయి, డిసెంబరు 3: విజయవాడ కొండపేట ప్యాసింజరు బండికి నిన్న కొండపల్లివద్ద ఎద్దుబండి ఢీకొని కంపార్టుమెంటు మెట్లమీద ప్రయాణిస్తూ ప్రయాణంచేస్తున్న 9 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

వారిలో ఒకరు వెంటనే మరణించారు.

విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న తక్కిన 8 మంది పేర్లు, చిరునామాలు ఈ క్రింద యివ్వబడినాయి:-

(1) రామగిరిరాజయ్య, రైల్వేకంట్రాక్టరు, రాయనపాడు.

(2) మత్తురాజుపుల్లయ్య, తండ్రిపేరు పాపయ్య, అలివిలిపాలెం, నందిగామ.

(3) నందిపాటి పాపయ్య, (కొర్రికుడు.)

(4) పి. జార్జి, చిన్నతోరల్లి, మదరతాలూకా.

(5) కటారి కోటేశ్వరరావు, పెదపాలెం.

(6) చినబాల పరంజ్యోతి, కేరాఫ్, ఓప్రకాశ్, పల్లవరం.

(7) నల్లమాగుతి విజయరాజు, తండ్రిపేరు ఎన్.మోసెస్, అత్తుకర, చెవుటూరు పోస్టు, వయా కొండపల్లి.

(8) వంగూరు ప్రతాపరావు. విద్యార్థి, జూనియర్ పాలిటెక్నిక్ స్కూలు, పడమటలంక.

బ్యాంకులో పట్టుపగలు చోరీ

రాజమండ్రిలో సేలం వాస్తవ్యుని అరెస్టు

రాజమండ్రి, డిసెంబరు 4: 1 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఆంధ్రా బ్యాంకులో శ్రీ పట్టి సూర్యనారాయణ నోట్లు లెక్క పెటుకుంటూ వుండగా - సేలం వాస్తవ్యుడు శ్రీ యి. జోసెఫ్ (20 సం.) నోటుకట్టను దొంగిలించగా సబ్ యిన్స్పెక్టరు శ్రీశేషారావు వానిని పట్టుకున్నారు. కేసు దర్యాప్తులో వున్నది. (స్వ.వి.)

ఉస్మానియా పరీక్షల ఫీజుకు ఆఖరి గడువు

హైదరాబాదు, డిసెంబర్ 2: 1962 మార్చి - ఏప్రిల్ నెలలో జరిగే ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షలకు రుసుము చెల్లించి (జరిమానా లేకుండా) దరఖాస్తులు దాఖలు చేసేందుకు డిసెంబరు 11 వ తేదీ ఆఖరి గడువుగా నిర్ణయించారు. రోజూ కొక రూపాయి జరిమానాతో 18 వ తేదీ వరకు రుసుము చెల్లించవచ్చును.

కాంగ్రెసు పార్టీనుంచి డా. రఘువీర నిష్క్రమణ

సరిహద్దుల రక్షణ విషయంలో పార్టీతో అభిప్రాయభేదాల ఫలితం

న్యూఢిల్లీ, డిసెంబరు 3: కాంగ్రెస్ ఎం. పి. డా॥ రఘువీర్, పార్టీకి రాజీనామా యిస్తూ శ్రీ నెహ్రూకు నేడొక లేఖ వ్రాశారు. ఆయన సరిహద్దుల విషయంలో కాంగ్రెస్ అవలంబిస్తున్న విధానంలో తనకూ పార్టీకిమ్యా వచ్చిన అభిప్రాయభేదాల కారణంగా పార్టీ నుంచి నిష్క్రమించారు.

గతవారంలో ఆయన "రక్షణ మంత్రిత్వం దేశప్రజలకు అతనిపట్ల నమ్మకంగలవ్యక్తి చేతుల్లో నేవుండాలి" అని వ్యాఖ్యానించినప్పుడు అతనిని దానికి సంజాయిషీ ఇమ్మని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అడిగింది.

"దీనికి సమాధానం ఏంలేదనీ" ఆయన తన రాజీనామానే అందించారు. ఐతే ఆయన తన రాజీనామా పత్రంలో పాటు, సరిహద్దుల రక్షణ విషయంలో ప్రభుత్వానికి సలహాలనిస్తూ ఒక విధానాన్ని మూడు నిండుపుటలలో రూపొందించి పంపించారు.

డా॥ రఘువీర్ 1948 నుంచి 1950 వరకూ అసెంబ్లీ సభ్యులు. 1952 నుంచి ఆయన రాజ్యసభ సభ్యులు. ఆయనది గుజరాత్.

వాస్తవానికి కొత్తగా లధక్ లో దురాక్రమణ జరిగిందీ అంటే అందుకు రక్షణమంత్రి రాజీనామా ఇచ్చివుండాల్సింది. పాతదురాక్రమణకంటే కొత్త దురాక్రమణ ప్రమాదమైంది. ఇప్పుడు సరిహద్దులరక్షణకై చేస్తున్న పనివీడీకూడ అందుకు తగినంతో, చాలినంత బలాన్ని యివ్వడంలేదు అన్నారు రఘువీర్. ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వబోవడంలేదట. ఆయన సభ్యత్వం వచ్చేనెలాఖరి మార్చిలో ముగుస్తుంది.

స్వతంత్రపార్టీలోగాని, జనసంఘంలోకాని చేరుతారా? అని అడిగితే "ఇంకా ఆలోచించేందుకు చాలాసమయముంది" అన్నారు.

ఢిల్లీలో బాంబు ప్రేలుడుపై లోక్‌సభలో విరామ తీర్మానం

ఈ సంఘటనకు మతకక్షతో సంబంధం ఉన్నదేమో చెప్పలేనని మంత్రి జవాబు

న్యూఢిల్లీ, డిసెంబరు 4: నిన్న రాజధానిలోని జుమ్మామసీదు ప్రాంతంలో ప్రేలుడు సంభవించటం పట్ల తమ విచారాన్ని వ్యక్తం చేస్తూ జీశీయాంగ మంత్రి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ఆ సంఘటనలో మత సంఘర్షణకు దోహదమేమీలేదని, అయినప్పటికీ ఆ విషయమై తాము నిశ్చయంగా చెప్పలేమని తెల్పారు.

ఒకరి ప్రాణాలను బలికొని మరి ముగ్గురిని తీవ్రంగా గాయపరిచిన బాంబు ప్రేలుడు గూర్చి చర్చించాలని శ్రీ మోహన్ స్వరూప్ తిదితిగులు లేవదీసిన సవరణ ప్రతిపాదనకు ప్రతికూలంగా మాట్లాడుతూ శ్రీ శాస్త్రి వైవిధ్యంగా పేర్కొన్నారు.

గత రెండేళ్ళల్లో రాజధానిలో పోలీసుల కొవలి ఎక్కువయిందని, తిత్తిలితంగా 1959 జనవరినుండి రాజధానిలో ఇటువంటి సంఘటనలు జరగలేదని శ్రీ శాస్త్రి తెల్పారు. అంతకు ముందు పెక్కుమార్లు బాంబు ప్రేలుడు సంభవించింది.

నిన్నటి ఉదంతంగూర్చి తాము ఎక్కువగా చెప్పలేమని, ప్రాథమిక దర్యాప్తు పూర్తయ్యేవరకు ఎటువంటి అభిప్రాయం వెలిబుచ్చటం మంచిదికాదని వారు చెప్పారు.

సభాపతి ప్రతిపాదనకు అనుమతి నివ్వలేదు. ఈ సంఘటనల్లో విదేశీ ప్రాబల్య మేమన్నా వుందా అని ఒకగు ప్రశ్నించగా శ్రీ శాస్త్రి అటువంటిదేమీ వున్నదనుకోవటం లేదని చెప్పారు. ఈ సంఘటనలపట్ల సభ్యులు తమ ఆందోళన ప్రకటించి, వాటినిగూర్చి సమగ్ర సర్వాంగ్యపు జరిపింపబడాలని ప్రభుత్వాన్ని కోరారు.

జీశీయాంగ మంత్రి భావిలో ఇటువంటి దుస్సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటారని నమ్ముతున్నామని సభాపతి తెల్పారు.

చైనాతో దృఢంగా వ్యవహరించాలి

లోక్‌సభలో ప్రతిపక్షం హెచ్చరిక

సంబంధాలు త్రెంచుకోవాలన్న ఉపసంఘం సూచనకు పి. ఎస్. పి. నాయకుని వ్యతిరేకత

న్యూఢిల్లీ, డిసెంబరు 4:

భారత సరిహద్దులపై చైనావారి కొత్త దురాక్రమణలను గూర్చి నేడు లోక్‌సభలో జరిగిన చర్చలో చైనాతో నిష్కర్షగా వ్యవహరించడము అవసరమని ప్రతిపక్షసభ్యులు గట్టిగా వాదించారు.

చర్చను వినుటకుగాను వచ్చిన ప్రేక్షకులతో గ్యాలరీలన్నీ కిటకిటలాడిపోయాయి.

జనసంఘం బృందం నాయకుడు శ్రీ వాజపేయీ చైనాతో దౌత్యసంబంధాలన్నింటినీ తెగతెంపులు చేసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో ప్రజా సోషలిస్టు పార్టీ బృందము నాయకుడు శ్రీ అశోక్ మెహతా శ్రీ వాజపేయీతో వ్యతిరేకించారు. అయితే ప్రధానమంత్రి కల్పించిన గందరగోళం పరిస్థితిని, బుద్ధిపూర్వకముగా ప్రదర్శిస్తున్న బలహీనతను, మెతకతనమును, అసందిగ్ధధోరణిని నిశితముగా విమర్శించారు. చైనాపట్ల ఖచ్చితముగా వ్యవహరించాలని ఆయన కోరారు. చైనాతో యుద్ధమునకు దిగాలనేది తమ ఉద్దేశ్యముకాదని, అయితే చైనావారి చొక్కీలను తొలగించుటకు కనీసము కొన్ని చర్యలు తీసుకొనడము అవసరం అని అన్నారు. పమితిలో చైనాను చేర్చుకోవచ్చును గాని అందుకోసము భారతప్రభుత్వము ప్రముఖ పాత్ర వహించనవసరం లేదన్నారు.

అనేకమంది సభ్యులు కాంగ్రెసువారు, ప్రతిపక్షమువారు శీఘ్రంగా రోడ్లను, విమానాశ్రయాలను, సైన్యానికి భవనాలను నిర్మించి సరిహద్దు రక్షణను పటిష్టముచేయాలని కోరారు.

డాక్టర్ రాంసుభాగ్ సింగ్ (కాంగ్రెసు) సైన్యాన్ని దూరముగా విసరివేసివున్న చొక్కీలలో సయం సమృద్ధంగా వుండేనిమిత్తము రవాణా విమానాలను, హెలికాప్టర్లను కొనవలసిందిగా సూచించారు.

భారత ప్రభుత్వమువారి చైనావిధానమునకు తీవ్ర విమర్శకు లైన శ్రీ వాజపేయీ మాట్లాడుతూ "చైనావారి దురాక్రమణ తీవ్రతను మధ్యపరచి చెపుతున్నారని" ఆరోపించారు. అందువలన ప్రభుత్వము ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు.

చైనావారి దురాక్రమణను గూర్చి ఇటీవల శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనను, వాషింగ్టన్‌లో చైనావారిగూర్చి కృష్ణ మీనన్ చేసినవ్యాఖ్యను తీవ్రముగా విమర్శిస్తూ భారత ప్రభుత్వమువారు చైనాకు పంపుతున్న నివేదికలను నెహ్రూగాని, మీనన్‌గాని చదువుతున్నట్లుతోచదని చెప్పారు. టిబెట్ వారి స్వయం నిర్ణయాధికార వాంఛను, భారత్ - నేపాల్ మైత్రిని బలపర్చాలని కోరారు.

ప్రధానమంత్రి రేపు చర్చలో పాల్గొంటారు.

సరిహద్దు పటముల ప్రసక్తి

భారతదేశములో చైనా ఆక్రమించుకున్న భూభాగము గూర్చి 'టైమ్సు ఆఫ్ ఇండియా' పత్రిక ప్రకటించిన పటము దాదాపుగా సరియైనదేనని, గీతలు గీసిన ప్రాంతము అనుమానాస్పదమైనదనీ శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ గోరె వేసిన ప్రశ్నకు సమాధానము ఇస్తూ 'టైమ్సు ఆఫ్ ఇండియా' పత్రిక ప్రకటించిన పటములో గీతలు వున్న భాగము యదార్థములమీద ఆధారపడి వున్నదికాదని చెప్పారు.

అందుకు కారణము వివరిస్తూ అట్లా చూపిన భాగము రెండు కొండలను చూపుతూ వానికి విశాలమైన మలుపును సమకూర్చి పెట్టినందువల్ల ఆభాగము యదార్థముల మీద ఆధారపడి లేదని వివరించారు. ఇట్లా చేయడానికి తగిన ఆధారము ఏమీ లేదని అన్నారు.

చైనా దురాక్రమణను చూపిస్తూవున్న పటాలను సభ్యులకు అందజేయవలసిందిగా కొందరు అడిగినప్పుడు అటువంటి ఆక్రమణలను చూపిస్తూవున్న మంచి అట్లాస్ గ్రంథాలయంలో వున్నదని దానిని సభ్యులు చూచుకోవచ్చునని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

కిరాణా వ్యాపారిపై దౌర్జన్యం

ముద్దాయిలకు జరిమానా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 3: దుర్గాప్రసాద్ అనే బజార్ ఘాట్ కిరాణా వ్యాపారిని చావ చితకగొట్టిన నేరానికి పద్మనాభన్, ఎమ్. షేక్ ఉస్మాన్ అనే ఇద్దరు రౌడీలకు మూడవ నగర మేజస్ట్రేటు శ్రీ వై. సత్యనారాయణ ఒక్కొక్కరికి రు 5 ల జరిమానా విధించారు.

జరిమానా విధించినట్లు ప్రకటించగానే పోలీసులు వారిద్దరిని విడిచిపుచ్చడం శాంతిభద్రతలకు భంగకరమని క్రిమినల్ ప్రాసీజర్ కోడ్ 106 వ సెక్షన్ క్రింద నిర్బంధంలో వుంచాలని కోరారు. మేజస్ట్రేటు ఇద్దరు ముద్దాయిలు 6 నెలలవరకు తమ శాంతి భద్రతలకు కాపాడుతామని రు 100 ల పూచికత్తు వ్రాసి యివ్వాలని ఆదేశించారు.

పంజాబు కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

లోకసభకు 15 మంది నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 3: కాంగ్రెసు పార్టీ కేంద్ర ఎన్నికలసంఘం నేడు సమావేశమయి పంజాబులోని 22 లోక్‌సభ స్థానాలకు, 154 శాసనసభ స్థానాలకు నామినేషన్లను పరిశీలించింది.

2½ గంటలసేపు చర్చించిన అనంతరం 15 లోకసభ స్థానాలకు అభ్యర్థులను నిర్ణయించారు. వారిలో శ్రీ గ్యాని గురుముఖ్ సింగ్ ముసాఫిర్, రక్షణశాఖ ఉపమంత్రి సర్దార్ సుర్జిత్ సింగ్ మజీతియా, లోకసభ ఉపసభాపతి సర్దార్ హుకుమ్‌సింగ్, శ్రీ రామ్ కిషన్‌గుప్తా, శ్రీ ప్రతాప్‌సింగ్ దౌల్తా ప్రభృతులు కలరు.

పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ ఇతరనాయకులతో సంప్రదించడానికి సమయాన్ని కోరినందున ఎన్నికలసంఘం నేడు శాసనసభకు అభ్యర్థుల జాబితాను పరిశీలించలేదు.

మెట్రిక్యులేటి అనిస్టెంటు ఆత్మహత్యా ప్రయత్నం

మందలించి విడుదల చేయాలని జడ్జి తీర్పు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 1: నికారాబాదు ప్రభుత్వ ఆస్పత్రిలో మెట్రిక్యులేటి అసిస్టెంటుగావున్న శ్రీమతి హెచ్. బాలే ఆత్మహత్యా ప్రయత్నానికి ఆమెను మందలింపుతో విడుదలచేస్తే చాలునని అదనపు సెషన్సుజడ్జి శ్రీ భాస్కరరాజు తమ తీర్పులో తెలియజేశారు.

శ్రీమతి బాలే విషపూరితమయిన కొన్నిమాత్రలు నోటిలో వేసుకుని నిద్రపోవడానికి ప్రయత్నించింది. దానితో తృప్తిచెందక చీరమీద కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకున్నది. అయితే సమయానికి అదుకోవడంవలన ఆమె హత్యాప్రయత్నం విఫలమయింది. మేజస్ట్రేటు ఈ కేసును విచారించి ముద్దాయిని మూడు నెలల జైలుశిక్ష విధించారు.

శ్రీ మనోహర రాజ్ సక్సేనా ముద్దాయితరపున వాదించారు.

గుల్జారీ సంఘం

శాసనసభలో విరామ తీర్మానాలకు నిరాకరణ

హైదరాబాదు, డిసెంబరు 4:— గుల్జారీ కమిషన్ పక్షపాతవైఖరి గూర్చి వచ్చిన అనేక విరామ తీర్మానాలను ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నేడు సభాపతి శ్రీ కాశీశ్వరరావు త్రోసివేశారు.

శ్రీయుతులు బ. యులమందారెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, మరికొందరు సభ్యులు విరామ తీర్మానాలకు నోటీసు ఇచ్చారు.

రేపు గుల్జారీసంఘం గూర్చి చర్చ జరుగుతుందనగా అప్పుడు సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశం వుందని చెప్పి సభాపతి విరామ తీర్మానాలను త్రోసివేశారు.

ఒంగోలు ప్రాంతంలో బస్సు సర్వీసులు

జాతీయీకరణ నిలుపుతూ హైకోర్టు ఉత్తర్వు

(స్వకీయ విలేఖ)

ఒంగోలు, డిశంబరు 3: మొన్న ఒక టవ తేదీనుంచి ఈ ప్రాంతంలో బస్సు సర్వీసుల జాతీయీకరణ జరగవలసింది. రోడ్డు రవాణా సంస్థవారు అవసరమైన ఏర్పాట్లన్నీ చేశారు. కాని ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు దీనిని నిలుపుచేస్తూ ఉత్తరువులు చేశారు. జనవరి ఒకటినుంచి ప్రయివేటుబస్సులే మామూలుగా నడుస్తాయి.

రాష్ట్రపతి జయంతి

సంజీవయ్య శుభాకాంక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 4:— రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ 77 వ జన్మదినోత్సవ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గౌరవాభివందనలు అర్పిస్తూ తంతి పంపారు. రాష్ట్రపతికి భగవంతుడు దీర్ఘ ఆయువు ప్రసాదించి ఆయన చిరకాలం దేశసేవ చేసేందుకు అవకాశాలు లభిస్తుందనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తము చేశారు.

ఢిల్లీలో పోలీస్ చలన చిత్రోత్సవం

న్యూఢిల్లీ, డిశంబర్ 1: డిశంబర్ 5 వ ఇటట పోలీస్ చలన చిత్రోత్సవానికి కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి, డా॥ బి. వి. కేస్కార్ ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ ఉత్సవం డిశెంబర్ 8 వరకు జరుగుతుంది.

ఇందులో 4 పోలీస్ చలన చిత్రాలను, నిడివి తక్కువ చిత్రాలు వాల్గొంటిని ప్రదర్శిస్తారు. తర్వాత ఆ చిత్రాలను బొంబాయి, మద్రాసు, మైసూర్, కౌన్పూరుల్లో ప్రదర్శిస్తారు.

బియ్యంపై నిర్బంధాల తొలగింపుకు చర్యలు

లోక్‌సభలో శ్రీ పాటిల్ వెల్లడి

ఇప్పటికి 7½ లక్షల టన్నుల బియ్యము 16.7 లక్షల టన్నుల గోధుమ నిల్వ

న్యూఢిల్లీ, డిసెంబర్ 4:

గోధుమల రవాణాపై అన్నిరకాల నిర్బంధాలు తొలగించబడినవి. బియ్యం రవాణాపై నిర్బంధాలు తొలగించే చర్యలు తీసుకోబడుతున్నవి. అని కేంద్ర ఆహార-వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోక్‌సభలో చెప్పారు.

బియ్యం రవాణాపై నిర్బంధాలను తొలగించడానికిముందు ఎలాంటి ఇబ్బంది వుండదని కూడా శ్రీ పాటిల్ చెప్పారు.

ఆహార ధాన్యాల రవాణాపై అన్నిరకాల నిర్బంధాలు తొలగించబడినవా? అని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు శ్రీ పాటిల్ పై సమాధానం చెప్పారు.

అంతకుముందు శ్రీ సుబోధ్ హన్స్ దాకు వ్యవసాయమంత్రి డా॥ పి. ఎస్. దేశముఖ్ సమాధానమిస్తూ 1961 నవంబర్ 12 వ తేదీనాటికి 7.5 లక్షల టన్నుల బియ్యము, 16.7 లక్షల టన్నుల గోధుమలు కేంద్రం నిల్వ చేసిందని చెప్పారు.

మూడో ప్రణాళికాంతానికి కేంద్రం 10 లక్షల టన్నుల బియ్యం, 40 లక్షల టన్నుల గోధుమలను నిల్వచేయాలని ప్రభుత్వ నిర్ణయం. ఉన్న నిల్వను విడుదల చేస్తూ మళ్లీ భర్తీ చేసుకుంటూ వుండాలి. గనుక కేంద్రం నిల్వ వుంచిన ధాన్యమునుండి కొంతి ధాన్యము విడుదల చేయబడుతున్నది. అయితే విడుదల చేసిన ధాన్యంలోటు కొత్త నిల్వలతో భర్తీ చేయబడుతున్నది" అని డా॥ దేశముఖ్ చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, ప్రస్తుతం కేంద్రం నిల్వచేసిన ధాన్యము 14 నెలల్లో నిల్వ చేయడమైందని శ్రీ పాటిల్ చెప్పారు. కేంద్రం లక్ష్యించిన ఆహార ధాన్యాలను 4 ఏండ్లలో నిల్వ చేయాల్సి వుంటుంది. ఇంతవరకు జొన్నలు, బజ్రా ధాన్యాన్ని నిల్వ చేయలేదు. ఈ ధాన్యాలను నిల్వ చేయడం అవసరమని ప్రభుత్వంభావిస్తే, నిల్వ చేస్తుంది" అని శ్రీ పాటిల్ చెప్పారు.

దేశంలో యిప్పుడు ఆహార ధాన్యాల నిల్వలు అనుకూలంగా వున్న పరిస్థితి దృష్ట్యా, అమెరికానుండి ఆహారధాన్యాల దిగుమతిని నిలిపివేయాలనే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తుందా? అని అడుగగా, ఇప్పటి ఆహారధాన్యాల నిల్వల అనుకూల పరిస్థితి అమెరికాతో చేసుకున్న పి. ఎల్. 480 ఒప్పందంపై ఆధారపడి వుందన్నారు.

దేశంలో ధాన్యాలను ఎక్కువగా నిల్వచేసేందుకు గిడ్డంగి వసతులను పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవి. వచ్చే 9 నెలల్లో గిడ్డంగులను నిర్మించే పెద్ద కార్యక్రమం ఒకటి వుంది" అని శ్రీ పాటిల్ అన్నారు.

పోర్చుగీస్ వలసలు

శాంతియుతంగా విముక్తి కావాలని శ్రీ గాల్‌బ్రైత్

జయపూర్, డిసెంబర్ 2: "అమెరికా పోర్చుగీసు వలసలకు శాంతియుత మార్గాలద్వారా స్వేచ్ఛ లభించితే చూడాలని కోరుతున్నాం"దని, భారత్‌లో అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రైత్ నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

"భారత్‌కు గోవా సరిహద్దుల్లో చిక్కులు కలుగుతున్నవి. దీనిపట్ల అమెరికా అభిప్రాయం ఏమిటి? అమెరికా గోవాకు ఆయుధ, సాధనసంపత్తిని సరఫరా చేస్తుందా?" అని ఒక పత్రికా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ గాల్‌బ్రైత్ యిలా అన్నారు:

"అమెరికా తరపున సమితికి రాయబార ప్రతినిధియైన శ్రీ అడ్లాయ్ స్టీవన్‌సన్ అమెరికా స్వయంపాలన సిద్ధాంతాన్ని బలపరుస్తుందని స్పష్టంచేశారు. అంతేగాక అమెరికా, సమితిలో పోర్చుగీసు వలసల తీర్మానాన్ని బలపరిచింది. అమెరికా పోర్చుగీసుకు గోవాలో ఉపయోగించేందుకు ఆయుధాలను సరఫరా చేయడంలేదు."

శ్రీమతి కెనెడీ రాక

శ్రీ గాల్‌బ్రైత్ శ్రీమతి కెనెడీ భారత్‌కు వచ్చే నెలాఖరులోగా రాగలరని చెప్పారు. రెండు మూడు వారాల పాటు యిక్కడ గడుపుతారని, రాజస్థాన్ రెండుమూడురోజులు గడుపుతారని అన్నారాయన. ఆయనవోపాటు "లెఫ్" "స్టెమ్" ల ప్రధాన సంపాదకుడున్నారు.

టపాకాయ ప్రేలుడులో ఒకరి మృతి

ముగ్గురికి గాయాలు: ఢిల్లీలో సంఘటన

న్యూఢిల్లీ, డిసెంబరు 3: పాత ఢిల్లీలో నేటి సాయంత్రం ఒక బజారులో టపాకాయ ప్రేలుడు సంభవించగా ఒకరు మరణించారు, ముగ్గురు గాయపడారు. ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాద కారణాన్ని దర్యాప్తు చేస్తున్నారు.

కలకత్తాకు గెగారిన్ దంపతుల రాక

కలకత్తా, డిసెంబరు 4: రష్యా అంతరిక్ష విజేత, మేజర్ యూరీ గెగారిన్‌కు నేటిపుదయం డండం విమానాశ్రయంలో ఘనస్వాగతం ఇవ్వబడింది. గెగారిన్ దంపతులకు పశ్చిమ బెంగాల్ విద్యామంత్రి, శ్రీ రాయ్ హరేంద్రనాథ్ చౌధురీ, రాష్ట్రప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, శ్రీ ఆర్. గుప్తా, తూర్పు యూరోపియన్ రాజ్యాల వ్యాపార ప్రతినిధులు స్వాగతి మిచ్చారు. మేజర్ గెగారిన్ ఇచట రెండురోజులు పర్యటిస్తారు.

వాయిదాపడ్డ రోడ్డుపనులకు మరో 80 లక్షలు మంజూరు

శాసనసభలో శ్రీ అల్లూరి వెల్లడి: పార్టు II పథకాలన్నీ ఆపాలని ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 4: రవాణా శాఖకు అదనముగా 80 లక్షల రూపాయలు మంజూరుచేసే విషయం ఆలోచనలో వున్నట్టు త్వరలోనే వుత్తర్వులు జారీకాగలవని తెలుస్తోంది.

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీయుతులు సి. హెచ్. రాజేశ్వరరావు, పి. చొక్కారావు ప్రతిపాదనపై ఒక ప్రకటనచేస్తూ అదనపుమొత్తము మంజూరుఅయిన తరువాతి వాయిదా వేయబడిన పథకాలను అవకాశాన్ని బట్టి ప్రారంభించవలసిందిగా రవాణా అదనపు చీఫ్ ఇంజినీరును కోరుతామని చెప్పారు.

"రవాణా శాఖకు ఖరారు అయిన పనులను నిర్వహించుటకై కనీసము రు 153.6 లక్షలు కావాలి. (ఆంధ్రకు రు 75.9 లక్షలు, తెలంగాణాకు రు 77.7 లక్షలు) ఇందుకు మంజూరులై బడ్జెటులో ఆంధ్రకు 31.6 లక్షలు, తెలంగాణాకు రు 24.3 లక్షలు కేటాయించారు. ఇ



ఇండోనీషియా వాణిజ్య ప్రతినిధివర్గం గతమాసం మద్రాసుకు వచ్చారు. దక్షిణ భారత వాణిజ్యమండలిలో రెండుదేశాల వాణిజ్య వ్యవహారాలను గురించి చర్చించారు.

తయారుచేసిన వస్తువులనే ఎక్కువ ఎగుమతిచేయాలి

లెదర్‌బోర్డు మాన్యుఫాక్చరింగ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో శ్రీ మనూభాయ్ షా ఉద్ఘాటన

మద్రాసు, డిసెంబరు 8:

తోళ్లు, ఉన్ని మొదలైన ముడిపదార్థాలు ఎగుమతి చేయడం కంటే, పారిశ్రామిక వేత్తలు తయారైన వస్తువులనే ఎక్కువగా ఎగుమతి చేయాలి. ఇందువల్ల ఇప్పుడు మనం సంపాదించే విదేశీద్రవ్యానికి మూడురెట్లు విదేశీద్రవ్యం లభ్యమవుతుంది. అని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయ్‌షా నేటి ఉదయం రెడ్‌హిల్స్‌వద్ద నాగప్ప పారిశ్రామికవాడలో 'లెదర్ బోర్డ్సు మాన్యుఫాక్చరింగ్ ఫాక్టరీ'కి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ప్రారంభోత్సవ సభకు మద్రాసు మంత్రి శ్రీ భక్తవత్సలం అధ్యక్షత వహించారు. ప్రార్థనానంతరం శ్రీ నాగప్పచెట్టియార్ శ్రీ మనూభాయ్‌షాకు స్వాగతం చెబుతూ, భారతప్రభుత్వం తోళ్ళ పరిశ్రమకు కేటాయించిన విదేశీద్రవ్యాన్ని మూడేండ్లలో పరిశ్రమ అరికట్టవలదని, దేశంలో జరుగుతున్న ఆర్థికాభివృద్ధి ఫలితంగా తమ ఫ్యాక్టరీవి స్వరణకు మరోమారు ప్రభుత్వ సహాయాన్ని కోరగలమని అన్నారు.

"జపాన్, అమెరికా, కెనడా, పశ్చిమ అమెరికా, ఇంగ్లండ్, రష్యాలో పలు విదేశాలను సందర్శించి మార్కెటింగ్ ఏర్పాట్లను పూర్తిచేసుకున్నాము. ద్వితీయ ప్రణాళికాంతానికి పూర్తిచేసిన 1020 లక్షల కాలిదోళ్ళ ఉత్పత్తిపై 40 శాతం అభివృద్ధిని మూడో ప్రణాళికకు ప్రణాళికా సంఘం నిర్ణయించింది. కడు సంపదలో అభివృద్ధి లేనందున, లభ్యమయ్యే తోళ్లు, తత్సంబంధమైనవాటిని సాధ్యమైనంతి మేరకు ఎక్కువ ఉపయోగించే పద్ధతులు అవసరము" అని నాగప్పచెట్టియార్ అన్నారు.

వృథాగా పోయే తోళ్ళ కత్తిరింపుల ముక్కలు, తుక్కు మొదలైనవాటితో చెప్పుల అడుగులు, ఉంగుటవార్లు, మొదలైనవాటినితయారుచేసేందుకు 'లెదర్ బోర్డ్సు మాన్యుఫాక్చరింగ్ ఫ్యాక్టరీ'కి కొల్పబడింది. వాణిజ్యరీత్యా యిలాంటి ఫ్యాక్టరీ నెలకొల్పడం భారతదేశంలోయిదే ప్రథమం.

శ్రీ మనూభాయ్ షా తన ప్రసంగంలో యింకా యిలాఅన్నారు:

"ఇలాంటి మధ్యరకం ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి నాగప్ప చెట్టియార్ లాంటి వారు ముందుకురావాలి. అప్పుడే దేశంలో పారిశ్రామికాభివృద్ధి అన్ని విధాలఅభివృద్ధి చెందుతుంది. మద్రాసులో ప్రముఖ పారిశ్రామికవేత్తలు వున్నారు. ఇప్పుడు చర్మాలు మొదలైన ముడిపదార్థాలు, వాటితో తయారైన వస్తువులకంటే ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. అలా కాకుండా తయారైన వస్తువులే ఎక్కువ ఎగుమతి చేసేందుకు కృషిచేయాలి."

దేశం అభివృద్ధి, ఆదేశంలోని ప్రజలు వేసుకునే కాలిదోళ్లనుబట్టి నిర్ణయించబడుతుంది కూడా. మూడవ ప్రణాళికాంతానికి దేశంలోనే 1500 లక్షల కాలిదోళ్లు అవసరమవుతాయి. కనుక, తయారుచేసిన వస్తువుల ఎగుమతికి అనుకూలంగా పరిశ్రమలను సరిదిద్దుకోవాలి. ఇందుకు విదేశీద్రవ్యం అవసరమైతే, ఆ విషయాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతతో పరిశీలిస్తుంది. వస్తువులోని ప్రతి విడిభాగాన్ని పారిశ్రామికవేత్తలు తమ ఫ్యాక్టరీలలోనే తయారుచేయకుండా ఇంజనీరింగ్, సాంకేతిక విద్యాసంస్థలనుండి బయటికి వచ్చే యువకులు, అనుమంగిక పరిశ్రమలు స్థాపించేందుకు వీలు కల్పించాలి. ఇలాంటి ఫ్యాక్టరీలకు, పెద్ద పరిశ్రమలకు తండ్రికొడుకుల సంబంధ ముండాలి.

దేశంలో 5-10 శాతంవరకే తోళ్ళు వృథా అవుతున్నవి. ఈ వృథా అయ్యే తోళ్లను సక్రమంగా వినియోగిస్తే తోళ్ల పారిశ్రామికోత్పత్తిలో 5-10 శాతాన్ని సాధించవచ్చు. కనుక ఇలాంటి 'లెదర్ బోర్డ్సు మాన్యుఫాక్చరింగ్ ఫ్యాక్టరీ' కూడా ముడిసరకు పరిమితంగానే వుంటుంది. శ్రీ నాగప్ప మార్గదర్శకంగా స్థాపించిన ఫ్యాక్టరీ విజయవంతమవాలని ఆశిస్తున్నాను."

తరువాత తోళ్ల పరిశ్రమాభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ ఎం. ఎల్. ఖైతాన్ మాట్లాడుతూ పరిశ్రమాభివృద్ధి నిరోధకములైన విద్యుత్ సప్లై, రవాణాపొకర్యాల కొరతలను తీర్చడము అవసరమని నొక్కి వక్కాణించారు.

శ్రీ భక్తవత్సలం మాట్లాడుతూ, ఎగుమతుల విషయంలో పారిశ్రామికవేత్తలకు మద్రాసు ప్రభుత్వం సహాయపడగలదన్నారు. శ్రీ అరుణాచలం వందన సమర్పణ చేశారు.

ఒంగోలు ఇంజనీరు మృతి

ఒంగోలు, డిశెంబరు 8: ఒంగోలు పురపాలక సంఘం అసిస్టెంటు ఇంజనీరు శ్రీ కె. రామచంద్రశాస్త్రి మొన్న మరణించారు. వారి వయస్సు 45. వారం రోజుల కిందటనే వారి పదవిని స్వీకరించారు. భార్య, తొమ్మిదిమందిపిల్లలు, వృద్ధులైన తల్లిదండ్రులు వున్నారు.

తెలంగాణాలో సారా దుకాణాలు

రాజధానిలో 38 వున్నట్టు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 2: ప్రణాళికలమంత్రి శ్రీ చిన్నప్ప ప్రశ్నకు సమాధానము ఇస్తూ తెలంగాణాలో 75 సారా దుకాణాలు వున్నాయనీ, అందులో సికింద్రాబాద్, హైదరాబాద్‌లలో 19 చొప్పున వున్నాయనీ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందు హైదరాబాద్‌లో 17, సికింద్రాబాద్‌లో 18 విదేశీ సారాదుకాణాలు వుండేవని, వీనివలన సాలీనా ఆదాయం 8 లక్షల 40 వేలవరకు వుండేదని ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానముగా రాష్ట్రంలో రెండు నాటు సారా ఫ్యాక్టరీలు వున్నట్లు, వాని ద్వారా 1959-60 లో రు 19,38,267 ల ఆదాయం వచ్చినట్టు, 1960-61 లో రు 30,67,000 ల ఆదాయం అంచనా వేయబడినట్టు మంత్రి తెలియజేశారు.

ప్రభుత్వానికి సూచన

నేడు శాసనసభలో తెలంగాణాలో మద్యనిషేధమును ఎప్పుడు ఏ విధముగా అమలుజరుపదల-చిందీ పరిశీలిస్తూ, ఒక ప్రకటనచేసి, నిరాహారదీక్షను విరమించుటకు సాధు సుబ్రహ్మణ్యమునకు అవకాశము కల్పించవలసిందిగా సభాపతి శ్రీ కాళేశ్వరరావు ప్రభుత్వానికి సూచించారు.

ప్రశ్నోత్తరాల అనంతరం శాసనసభ ఈ విషయాన్ని ప్రస్తావించి చెంటనే ఉపవాసమును విరమించ వలసిందిగా శ్రీ కాళేశ్వరరావుసాధు సుబ్రహ్మణ్యంగారికి విజ్ఞప్తిచేశారు. ప్రణాళికల మంత్రి శ్రీ రంగారెడికూడా అదే విధముగా విజ్ఞప్తిచేశారు.

విజయవాడలో పుష్పప్రదర్శన

విజయవాడ, డిశంబరు 1: ఈపట్టణంలో పుష్పప్రదర్శనను పురపాలక సంఘం వచ్చేజనవరి మూడవవారంలో నిర్వహిస్తోంది. ఈ ప్రదర్శనలో మూడు రకాల బహుమతులను ఇస్తున్నారు. ప్రదర్శనలో ఉత్తమంగా ఎన్నికైన పూమొక్కకు, పువ్వులతో చేసిన చక్కని అలంకరణకు, పట్టణంలోని గృహాలలో చేసిన చక్కని పూదోటకు బహుమతుల నిస్తారు.

ఈ పట్టణంలో ఇలాంటి ప్రదర్శన జరగడం యిదే ప్రథమం.

గోవా విముక్తికి చర్యలలో ఆలస్యం ఏమాత్రం తగదు

ప్రభుత్వవిధానాన్ని విమర్శిస్తూ పి. ఎస్. పి. నాయకుడు అశోక్ మెహతా హెచ్చరిక

బెంగుళూరు, డిసెం 8: గోవాపై దెబ్బతీయటానికి సరియైనకాలం కొరకు ఎదురుచూచే ప్రభుత్వ విధానాన్ని ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడు నిశితంగాఖండించారు. గోవాలోని పరిస్థితి ఆలస్యానికి అవకాశం ఇవ్వటం లేదని ఆయన అన్నారు.

సరియైన సమయం కొరకు భారత ప్రభుత్వం ఎదురుచూస్తూ కూర్చుంటే అందువల్ల గోవనుల ఇక్కట్లు పొడిగింపబడటం మాత్రమే జరుగుతుందని ఆయన అన్నారు.

'వలసల సామ్రాజ్యాలు గతకాలానికి చెందినవి. ప్రపంచంలో ఆ తరగతికి చెంది మిగిలి ఉన్నది పోర్చుగీసు సామ్రాజ్యం ఒక్కటే. ఈ పరిస్థితులలో పోర్చుగీసువారిని భారత్‌నుండి తరిమివేయటానికి వేరే కారణం కొరవడి లేదు' అని శ్రీ మెహతా పత్రికలవారితో అన్నారు.

చైనా దురాక్రమణ తొలగిందటానికి పట్టుపట్టి పనిచేయాలని ప్రధానిని శ్రీ మెహతా ఆర్థించారు.

రష్యాలో భారత రాయబారిగా పనిచేసిన శ్రీ కె. పి. యస్. మీనన్ నేడు లిటిగార్‌లో మాటలాడుతూ పోర్చుగీసువారు గోవా, అంగోలా ప్రజాభిప్రాయాన్ని అడ్డుకోలేక ఆణచజాలరని అన్నారు.

పోర్చుగీసుల చేతుల్లో థామస్‌డియాస్ హింస

బొంబాయి, డిసెంబరు 8: గోవాలోని సేనలు పంపే విషయంలో భారత దేశపు ఎత్తుగడల సమాచారం రాబటాలనే ఉద్దేశ్యంతో పోర్చుగల్ అధికారులు శ్రీ థామస్‌డియస్ అనే వ్యక్తిని నానా హింసలకు గురిచేస్తున్నారని ఇక్కడి గోవన్ జాతీయసంఘానికి సమాచారం అందింది. శ్రీ థామస్‌డియస్ గోవన్ జాతీయసంఘ ప్రధానకార్యదర్శి శ్రీ బోసీ ఫాసిమోడియస్ సోదరులు.

శ్రీ థామస్‌డియస్ గత అక్టోబరు 30 వ తేదీన సరిహద్దులదాటిభారతులో ప్రవేశించారు. ఆనాటినుండి ఆయనపై కన్నువేసిఉంచిన పోర్చుగీసుఅధికారులు ఆయన తిరిగి గోవాలో ప్రవేశించగానే అరెస్టు చేశారు. ఆనాటినుండీ ఆయన సమాచారం ఎవరికీ తెలియలేదు. ఆయనను చూడ ననుమతి కోరిన బంధువులకు పోర్చుగల్ అధికారులు ఏవిధమైన సమాచారమూ చెప్పటానికి నిరాకరించారు. ఆయనను నానాహింసలకు గురిచేశారనీ, ఆయన పరిస్థితి తీవ్రంగాఉందనీ తెలుస్తున్నది.

తమ నేతకుడి నానాహింసలకు గురిఔతున్న రాజకీయ ఖైదీలను భారత దేశం చెలుపలఉన్న ఏఅజ్ఞాతప్రదేశానికో తరలించాలని పోర్చుగల్ వారు ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

కామాంధులైన పోర్చుగీసు సైనికుల వధ

గతవారం కంగోలింగ్రామానికిచెందిన ఒక యువతి నీరు తీసుకొని రాబటానికి బావివద్దకువెళ్తుండగా అక్కడ పొంచి ఉన్న ముగ్గురు పోర్చుగీసు సైనికులు ఆమెను బలాత్కరించ ప్రయత్నించారు. అంతట గ్రామీణులు కోపోద్రిక్తులై పోర్చుగీసుసైనికులు ముగ్గురినీ చంపివేసినట్లు ఇక్కడి వార్త లందాయి.

ఈ సందర్భంగా పోర్చుగీసు అధికారులు అనేక గ్రామీణులను అరెస్టుచేసి మారో వాళు తీసుకొనివెళ్లారు.

గోవానుండి పోర్చుగీసువారు వెంటనే నిష్క్రమించాలని నినాదాలు చేస్తూ పాఠశాల విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు.

పాంగుమెంబద్ద ఒక పోర్చుగీసు జీపును అజ్ఞాతవాదులు ప్రేల్చివేశారనీ తత్ఫలితంగా పోర్చుగల్ బలాల రవాణా రాత్రిపూట నిలచిపోయిందని తెలుస్తున్నది.

పోర్చుగీసు నావ ఆల్‌బుల్‌క్యుమెర్ నిన్న ఉదయం ఎనిమిదిగంటలకు అంజదీవ్ దీవినుండి బయలుదేరి రాత్రి 10 గంటలకు దీవిచేరిందని కార్వార్ కందిన సమాచారం వెల్లడిస్తున్నది.

అంజదీవ్ దీవి సమీపాన చేపలవేట మళ్లీ ప్రారంభమైంది. అంజదీవ్ దీవి కెదురుగా వున్న బింగాలో మామూలుగా జరిగే సంత నిన్న ప్రశాంతంగా జరిగింది. గోవానుండి మంజలీమీదిగా వచ్చిపోయే ప్రయాణీకుల రవాణా మామూలుగా జరుగుతున్నదని తెలుస్తున్నది.

మద్రాస్, డిశెంబర్ 2: మద్రాసునుండి బందరువాళికి వెడుతూవుండగా బస్సు ఒకటి ఇవాళ మధ్యాహ్నం మద్రాస్-పల్లవరం మధ్యాతిరిగే బస్సుకు ఢీకొన్నందున 23 గుర్గికి గాయాలు తగిలాయి.

పరిపాలనా పద నిఘంటువు

శాసనసభకు నివేదిక సమర్పణ

హైదరాబాద్, డిసెంబర్ 2: పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన పదజాలసంగ్రహణకు ఏర్పాటైన తెలుగు నిఘంటువు సంఘపు నివేదిక నేడు శాసనసభకు అందజేయబడింది.

శ్రీ కాళేశ్వరరావు అధ్యక్షులుగా వున్న ఈ సంఘం 1960 జూన్ 4 తో తన పనిని ముగించింది.

ఈ నిఘంటువు అయిదువేల ప్రతులను ముద్రించుటకుగాను ప్రభుత్వము రు 35200 ల వరకు మంజూరుచేసి వున్నారు. 1957అక్టోబరులో ఏర్పాటు అయిన ఈ సంఘమును 1958 డిసెంబరు 12వ ఒకసారి పునర్నిర్మాణం చేశారు.

నోటీసు

The Adoni Mutual Benefit Permanent Fund Ltd., ADONI.

1961 సంవత్సరం డిసెంబర్ నెల 30 తేదీలు శనివారం ఉదయం 8-30 ఘంటలకు ఆదవాని మ్యూచుయల్ బెనిఫిట్ పర్మనెంటు ఫండ్ లిమిటెడ్ కంపెనీ షేరు హోల్డర్ల జనరల్ బాడీ మీటింగు ఆదవానిలో పదగుకం పేసీవారి రిజిష్టర్డు ఆఫీసు (స్వంత బిల్డింగ్ B. N. టాకీస్ రోడు)లో జరుపబడునని షేరుహోల్డర్లకు యిందువల్ల తెలుపడమైనది.

విషయములుంగల బ్యాలెన్స్ షీటు పంపడమైనది. కావలసినవారు మరలా కోరినయెడల యివ్వబడును.

(Sd) D. Mahadevappa,
తేది 1-12-61. Secretary



కేశ శృంగారములోని సొగసు దనము

స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్ వారి కేశ శృంగారములోని సొగసుదనమును పొందండి. ఈ తరం నూనె మీ కేశములను మృదువుగా మరియు మనోహరముగా ఉంచుతుంది.



కోలాలంకరణకు మాదనలు: తమ స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్‌ను తలకు పట్టుగా రుద్దుకోండి. తమ వెంట్రుకలు అగమ్యగోచరంగా ముడిపడుతుంటే, తలపైన మరియు ముడిపడే కరంమంతా మంచిగా పెరుగుతుంది. మిగిలిన భాగము కడవ పైచేత ప్రేలాడేలా ఉంచి పెరుగుతుంది. (కేశ బొమ్మ) తలకట్టుకోసం పెరుగుతున్నప్పుడు పరకలను తొలగించి. (కేశ బొమ్మ)

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

స్వస్తిక్ హెయిర్ స్టైల్ "అలంకార"

ఉచిత* ఒక దువ్వెన్న ఉచిత బహుమానము స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్ పెద్ద సీసా ప్రతిదానితో

* షరతులు వర్తిస్తాయి



ELEGANT

ఫిలిప్స్ బ్యాటరీ చార్జర్స్

గ్యారేజీలకు
సర్వీసు
స్టేషన్‌లకు



అనేక రకాలు కలవు	
రకం	ఔట్‌పుట్
పిహె 5040	36 వా– 6 యాంప్స్
పిహె 5050	60 వా– 6 యాంప్స్
పిహె 5060	72 వా– 6 యాంప్స్
పిహె 5070	120 వా– 6 యాంప్స్
(డబుల్ సర్క్యూట్)	లేదా 60 వా–12 యాంప్స్
పిహె 5080	72 వా–15 యాంప్స్

PHILIPS

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

PSPH 150 TE

అదౌలా షోంబేలను సమావేశపరచటానికియోలోప్రయత్నం

కటాంగా అధ్యక్షునితో మంతనాల అనంతరం లియోపాల్డ్‌విల్లే ప్రయాణం

బ్రాజ్‌విల్లే, డిసెంబరు 4: కాంగో ప్రధాని అదౌలా, కటంగా అధ్యక్షుడు షోంబే కలుసుకొనే సావకాశం కలిగించే ప్రయత్నంలో, పూర్వం ఫ్రెంచి వారి అధీనంలోవుండిన కాంగో అధ్యక్షుడు ఆబీ ఫుల్‌బర్గ్ యోలో రాత్రి లియోపాల్డ్‌విల్లే వెళ్ళినట్లు తెలిసింది.

వీరి ప్రయాణోద్దేశం అధికారరీత్యా వెల్లడిపడలేదు. కాని, లియోపాల్డ్‌విల్లే, ఎలిజబెత్‌విల్లే ప్రభుత్వ పెద్దల మధ్య రాజీ కుదిర్చేందుకు శ్రీ యోలో నిశ్చయించుకొన్నారని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

శ్రీ షోంబే మొన్న నిక్కడికి రావటం, శ్రీ అదౌలాతో సమావేశానికి యత్నించటం తెలిసిందే, తమను కలుసుకొని మాటలాడాలంటే శ్రీ షోంబే ముందు కాంగో అంతటిపైనా కేంద్ర ప్రభుత్వం అధికారాన్ని గుర్తించాలనీ, లియోపాల్డ్‌విల్లే రావాలనీ శ్రీ అదౌలా మరతులు పట్టారు. ఇప్పుడు శ్రీ అదౌలా ఆ మరతులను వదులుకొనేటట్లు చేసేందుకు శ్రీ యోలో ప్రయత్నిస్తారని కూడా ఈ వర్గాలవారు తెల్పారు.

ఇదిట్లా వుండగా శ్రీ షోంబే రాత్రి ఇక్కడినుంచి పారిస్ వెళ్ళారు. ఫ్రెంచి అధికారులు అక్కడవిమానాశ్రయంలో పత్రికా విలేఖరులు శ్రీ షోంబేని కలుసుకొనేందుకు వీలులేనంతగా పోలీసు బందోబస్తు చేసినట్లు వార్త అందింది.

శ్రీ షోంబే కోరికపైనే ఇటువంటి ఏర్పాటుచేసినట్లు ఒక అధికారి చెప్పారు.

అయితే బ్రాజ్‌విల్లేనుంచి విమానంలో తిమతోపాటు ప్రయాణించిన రాయిటర్ విలేఖరితో శ్రీ షోంబే ప్రసంగిస్తూ, తమ కనుగారుడు ఈమధ్య పారిస్‌లో శస్త్ర చికిత్స చేయించుకొన్నాడనీ, అతనిని చూసిపోయేందుకే తాను పారిస్ వెడుతున్నారనీ చెప్పారు.

ఒంగోలు ఇంజనీరు మృతి

ఒంగోలు, డిశెంబరు 8: ఒంగోలు పురపాలక సంఘం అసిస్టెంటు ఇంజనీరు శ్రీ కె. రామచంద్రశాస్త్రి మొన్న మరణించారు. వారి వయస్సు 45. వారం రోజుల కిందటనే వారి పదవిని స్వీకరించారు. భార్య, తొమ్మిదిమందిపిల్లలు, వృద్ధులైన తల్లిదండ్రులు వున్నారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras : 22244 & 21747 Hyderabad 5703